

# రికార్డులు అప్‌డేట్‌గా ఉంచుకోవాలి : ఎస్‌పి



మాట్లాడుతున్న ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు

**ప్రజాశక్తి - రాయచోటి టౌన్**

రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంచుకోవాలని ఎస్‌పి వి.విద్యాసాగర్ నాయుడు అన్నారు. మంగళవారం పోలీసు ప్రధాన కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కచ్చితమైన సమాచారం వచ్చేలా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. అనంతరం స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ రాజా రమేష్, సత్యనారాయణ, రాజారెడ్డి, ఎఎస్ఐలు, జిల్లాలోని స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట్రాక్టు టీచర్లుగా మార్చే వరకూ పోరాటం

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు
- కలెక్టరేట్ ఎదుట గిరిజన గురుకుల ఉపాధ్యాయుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



కలెక్టరేట్ ఎదుట రిలే దీక్షల్లో కూర్చున్న గిరిజన గురుకుల ఉపాధ్యాయులు

**ప్రజాశక్తి - రాయచోటి టౌన్**

గిరిజన గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా మార్చే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, జిల్లా కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో గిరిజన ఉపాధ్యాయులు రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. దీక్షల్లో ఉపాధ్యాయులు శ్రీనివాసులు నాయక్, మహదేవ్, హరిత, సరోజలు కూర్చున్నారు. ఈ సందర్భంగా గిరిజన ఉపాధ్యాయులు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్లకార్డులు చేత బట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన గురుకుల పాఠశాలల్లో పదేళ్ల నుంచి విద్యార్థుల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న గిరిజన ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న వైఖరి సరికాదన్నారు. గిరిజన ఉపాధ్యాయులు సమ్మె డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. గిరిజన ఉపాధ్యాయులు అసోసియేషన్ నాయకులు శ్రీనివాసులు నాయక్, సరోజ, హరిత మాట్లాడుతూ సాధారణంగా చనిపోయిన లేదా రిటైర్ అయిన వారి స్థానాల్లో డిఎస్‌సి నియామకాలు చేపడుతున్నారని, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారిని తొలగించి వారిని డిమోషన్ చేసి పార్ట్ టైం టీచర్స్‌గా మార్చే సంస్కృతి దేశంలో ఎక్కడా లేదని తెలిపారు. కేవలం ఎపిఓ ఉందని వెంటనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 2022 పిఆర్‌సి ప్రకారం వేతనాలు పెంచాలని, కాంట్రాక్టు టీచర్స్‌గా ప్రమోట్ చేయాలని కోరారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు గిరిజన గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల నిరసన దీక్ష శిబిరం వద్దకు వెళ్లి ఉద్యోగ భద్రత కోసం చేస్తున్న పోరాటలకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో ట్రైబల్ టీచర్స్ మహదేవ్ విజయకుమారి, స్వర్ణ, లక్ష్మీదేవి, రెడ్డెమ్మ, ప్రదీప్, సౌజన్య, దేవి, కాదంబరి, గీత, సుమతి, ప్రకాష్, వనిత, త్రివేణి, కల్పన, సుహాషిణి చందన, సుజాత, లావణ్య, నిరీషా, జిల్లాలోని గిరిజన పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎపిజిబిని కడపలోనే కొనసాగించాలి

**- మాజీ ఎమ్మెల్సీ గేయానంద్**



సదస్సులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

**ప్రజాశక్తి-కడప అర్బన్**

రైతులకు, మధ్య తరగతికి, వ్యాపార వర్గాలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు (ఎపిజిబి) ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ అన్నారు. మంగళవారం స్థానిక యుటిఎఫ్ భవనలో సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గేయానంద్ మాట్లాడుతూ ఎపిజిబి ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కరవు పీడిత, వెనుకబడిన ప్రాంతమైన కడపలో బ్యాంకు ఉనికి ప్రాంతీయ అభివృద్ధికి కీలకంగా మారిందన్నారు. దేశంలో ఉన్న 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో అగ్ర స్థానంలో ఎపిజిబి ఉందని, 552 శాఖలతో రూ.50 వేల కోట్ల టర్నోవర్‌తో రూ.802 కోట్ల లాభాలతో రూ.4591 కోట్ల రిజర్వ్‌తో వ్యాపారాభివృద్ధిలో మిగతా గ్రామీణ బ్యాంకులకన్నా అగ్రభాగాన ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న 4 గ్రామీణ బ్యాంకులను విలీనం చేస్తున్నందున, ఈ నాలుగు గ్రామీణ బ్యాంకులలో కడపకు సంబంధించిన ఎపిజిబి అన్ని రంగాలలో వ్యాపార పరంగా అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఇక్కడ 2800 ఉద్యోగులు పనిచేస్తున్నారని, మిగిలిన మూడు గ్రామీణ బ్యాంకుల్లో ఉద్యోగులను కలిపినా అంతమంది లేనందున, ఏ బ్యాంకు అయితే డిపాజిట్లు, టర్నోవర్ ఎక్కువగా ఉంటే ఆర్థిక శాఖ మార్గదర్శకాల తొలి ప్రాధాన్యత ప్రకారంగా తీసుకోవాలన్న సూచన ఉందని, దాని ఆధారంగా కడప ప్రధాన కార్యాలయాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఇప్పటికే రాయలసీమ ప్రాంతంలో ఉన్న హైకోర్టు, లా యూనివర్సిటీ, ఎంఎస్ఎంఇ కేంద్రం, గతంలో అనంతపురంనకు రావాల్సిన ఎయిమ్స్‌ను, ఇలాగా ఎన్నో రకాలుగా ఇక్కడి వాటిని ఇతర ప్రాంతాలకు తరలించి రాయలసీమ ప్రాంతాలకు అన్యాయం చేశారని, ఈ ఒరవడిని ఇలా కొనసాగించవద్దని కోరారు. రాయలసీమ అభివృద్ధి వేదిక కన్వీనర్ డాక్టర్ సి.ఓబుల్‌రెడ్డి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు జానమద్ది విజయ భాస్కర్, ఎపిజిబి పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ బాబు మాట్లాడుతూ వ్యాపారం, టెక్నాలజీ, ఆర్‌బిఐ అనుమతించిన ప్రత్యేకమైన కరెన్సీ చెస్ట్ సౌకర్యం, సొంతభవనాలు ఎపిజిబికే మాత్రమే ఉన్నాయని తెలిపారు. కడపలోనే కొనసాగించడం సముచితమని కోరారు. 2006లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కడపలోని ఎపిజిబి ప్రధాన కార్యాలయానికి 50 సెంట్ల విస్తీర్ణ స్థలాన్ని కూడా కేటాయించగా, 2015లో కడప నగరంలోని మరియాపురం వద్ద అన్ని సౌకర్యాలతో భవనాన్ని రూ.15 కోట్లతో నిర్మించారన్నారు. మిగిలిన ప్రాంతీయ బ్యాంకులకు సొంతభవనాలు కూడా లేవన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ బ్యాంకులకు స్పాన్సర్ బ్యాంకుగా కెనరా బ్యాంకు ఉండడం, ఆ కెనరా బ్యాంక్ హెడ్ ఆఫీస్ బెంగళూరులో ఉండడం కూడా కడపకు అడ్వాంటేజ్‌గా ఉంటుందని పేర్కొన్నారు. వెనకబడిన రాయలసీమ ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వడం కూడా చాలా అవసరమన్నారు. ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, విలీనం తరువాత ఏర్పడ్డ బోయే రాష్ట్ర స్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేయాలని కోరారు. సదస్సులో అనేక సంఘాల నాయకులు రాజశేఖర్ రాహుల్ (జెవివి), అవధానం శ్రీనివాస్ (ఇన్సూరెన్స్), సుబ్బారెడ్డి (పోస్టల్), సుధాకర్ (టెలికం), శివశంకర్ (విద్యుత్), రామకృష్ణారెడ్డి (పెన్షనర్స్), ఎపిజిబి యూనియన్ నాయకులు హనుమంతరెడ్డి, మహమ్మద్, శ్రీనివాసరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**ప్రజాశక్తి-సంబేపల్లి (రాయచోటి)**

జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంబేపల్లి మండలం గుంటపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు మంత్రి హాజరై మాట్లాడుతూ జిల్లాలో నూటికి 90 శాతానికిపైగా భూ సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఆ భూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తు న్నామన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, 22ఎ భూముల అక్రమాలతో పాటు, పలు రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆన్‌లైన్ చేయడంతో పాటు నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అధికారులు రెవెన్యూ సదస్సులను సీరియస్‌గా తీసుకుని భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇకనుంచి భూ బాధితులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీలను వీలైనంతవరకు అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రెవెన్యూ సదస్సుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాబోయే రోజులలో జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు సిబ్బంది తమ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు. మంత్రి బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు.

**సచివాలయంలో మంత్రి తనిఖీ :** సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని మంత్రి మండిపల్లి పేర్కొన్నారు. రాయచోటి మండల పరిధిలోని కాటిమాయకుంట గ్రామ సచివాలయాన్ని మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. మంత్రి సచివాలయాలకు వచ్చే అర్జీల గురించి అడిగి తెలుసుకున్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు**

**చిన్నమండెం :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసంలో మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యలు అధికంగా ఉన్నందున ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజాదర్బార్‌లో వచ్చే సమస్యలలో 90 శాతానికి పైగా భూ సమస్యలు ఉన్నాయని, వీటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తహశీల్దార్ కార్యాలయాలలోని విఆర్ఓల నుంచి తహశీల్దార్ వరకు గ్రామాలలో పర్యటించి భూ సమస్యలపై ఆరా తీయాలన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు జిల్లా అధికారులకు తెలియజేసి పరిష్కరించాలన్నారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను మంత్రి స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి




కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పెన్షనర్లు

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్**

కూటమి ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్ర పెన్షనర్స్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శ మునిగోపాలకృష్ణ అన్నారు. మంగళవారం జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జిఆర్‌టి హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా పెన్షనర్ల పితామహుడు నకారా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. జాతీయ పెన్షనర్స్ పార్టీ అవశ్యకతపై కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్.ముని గోపాలకృష్ణ మాట్లాడుతూ పెన్షనర్ల పితామహుడు నకారా అందించిన సహకారంతోనే నేడు ఉద్యోగులు విశ్రాంత జీవితంలో సంతోషంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం విజయం కోసం తామంతా అండగా నిలిచామని చెప్పారు. కూటమి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి నెలా సక్రమంగా పెన్షన్ అందుతోందని తెలిపారు. చాలా కాలంగా పెన్షనర్లు ఎదొర్కొంటున్న కొన్ని సమస్యలు పరిష్కరించి, బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మునిరత్నమయ్య మాట్లాడుతూ జాతీయ పెన్షన్ల దినోత్సవానికి కారణభూతమైన నకారా పెన్షనర్లకు డేట్ అఫ్ బర్త్, డేటాఫ్ రిటైర్మెంట్ అనే తారతమ్యం లేకుండా ప్రభుత్వంపై కేసు వేసి సుప్రీం కోర్టు నుంచి చారిత్రాత్మక తీర్పును తీసుకువచ్చిన మహనీయుడని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పెన్షనర్ల న్యాయమైన కోర్కెల పరిష్కారానికి పోరాడుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి తిమ్మయ్య, ద్వారకనాథ్ రెడ్డి, కృష్ణమూర్తి, డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు, ప్రొఫెసర్ శ్రీనివాసులు, జిల్లా ఆర్గనైజర్ కృష? మూర్తి, జిల్లా మహిళా అధ్యక్షులు శకుంతలమ్మ, జిల్లా జాయింట్ సెక్రటరీ జగన్ మోహన్, విశ్రాంత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి, సరస్వతమ్మ, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి ఉస్మాన్ సాహెబ్‌తోపాటు పలువురు పెన్షనర్లు పాల్గొన్నారు.

**విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...** పెన్షనర్ల జీవితాల్లో స్వరూప్ నకారా వెలుగులు నింపారని విశ్రాంత ఉద్యోగుల సంఘం శాఖ అధ్యక్షులు బి.టి.నరసింహులు, ప్రధాన కార్యదర్శి బి.వెంకటరమణ పేర్కొన్నారు. ఎన్‌జిఓ హోమ్‌లో జాతీయ పెన్షనర్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో పెన్షన్ కోసం పోరాడి సాధించి పెట్టిన స్వర్గీయ నకారా పెన్షనర్స్‌కు పునరజ్జీవం ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ఎటిఓ ఎ.శ్రీనివాసులు, ఎస్‌టిఓ బి.నరేశ్, విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు వి.గురుమూర్తి, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కృష్ణప్ప పాల్గొన్నారు.




కిశోరి వికాసంపై ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**ప్రజాశక్తి-వాల్మీకిపురం**

బాల్య వివాహాలను చేయడం వలన వారి భవిష్యత్తు చాలా దెబ్బతింటుందని, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిడిపిఓ భారతి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ భవనంలో కిశోరి వికాసం కార్యక్రమం సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ కిశోరి వికాసం పున:ప్రారంభం రాష్ట్రంలోని ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ చక్కటి అవకాశమన్నారు. కిశోరి బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. నిర్దేశించిన వయస్సులో వివాహాలు జరిపించాలని, లేదంటే ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయన్నారు. బడిబయట పిల్లలను గుర్తించి వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎంపిడిఓ మనోహర రాజు మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు పిల్లలను పనులకు కాకుండా బడికి పంపాలని సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం నేరమని, వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు ఈ విషయంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేసి, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రోహిణి, అరుంధతి, సర్తాజ్‌బేగం, ఎపిఎం సునీల్, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చౌకదుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాశక్తి-వాల్మీకిపురం**

మండలంలో ఖాళీగా ఉన్న చౌకదుకాణాలకు శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయుటకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహశీల్దార్ పామిలేటి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకిపురం పట్టణంలో తొమ్మిది షాపులకు, అలాగే చింతపర్తిలో 2, చారావాండ్లపల్లిలో 1, కూరపర్తిలో 1, అయ్యవారిపల్లిలో 1, కొత్త మంచూరులో 1, గండబోయనపల్లిలో 1, యర్రావాండ్లపల్లిలో 1, బూడిదవేడులో 1, గంగాదొడ్డిలో 1 చౌకదుకాణాలను ఖాళీ ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్ పాసై, 18-40 ఏళ్లలోపు ఉండి, స్థానికులు అర్హులని తెలిపారు. ఇంటర్ పాసైన అభ్యర్థులు లేకపోతే ఇంటర్ ఫెయిల్ అయిన వారిని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఆశక్తి గల అర్హులైన అభ్యర్థులు ఈ నెల 21వ తేది సాయంత్రం 5గంటలలోపు తహశీల్దార్ వారి కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలని సూచించారు. దరఖాస్తులు అర్హత కలిగిన అభ్యర్థులకు రాతపరీక్ష ఉంటుందని తెలిపారు. రాత పరీక్షల్లో ఉత్తీర్ణ సాధించిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి, 1:15 నిష్పత్తిలో ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

# వృత్తిపరమైన అభివృద్ధిని పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న విజయలత

**ప్రజాశక్తి-మదనపల్లి**

ఐఇఇఇ సభ్యత్వం ద్వారా అధ్యాపకులు, విద్యార్థులు వృత్తిపరమైన అభివృద్ధిని పెంపొందించుకోవాలని హైదరాబాద్ ఐఇఇఇ విభాగం చైర్మన్ డాక్టర్ వై.విజయలత అన్నారు. మంగళవారం మిట్స్‌లో ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం వారు ఐదు రోజుల పాటు అంతర్జాతీయ ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నానోటెక్నాలజీ ఫర్ ఇంటిగ్రేటెడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్, హెల్త్‌కేర్, ఎన్విరాన్‌మెంటల్ సస్టైనబిలిటీ అను అంశంపై అంతర్జాతీయ స్థాయిలో అధ్యాపకులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వై.విజయలత మాట్లాడుతూ ఐఇఇఇ సభ్యత్వం యొక్క ప్రాముఖ్యతను, దాని యొక్క విస్తారమైన వృత్తిపరమైన ప్రయోజనాలను అధ్యాపకులకు వివరించారు. ఐఇఇఇ సభ్యత్వం ద్వారా వృత్తిపరమైన వృద్ధిని పెంపొందించడానికి విద్యార్థులు, అధ్యాపకులను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రపంచ నిపుణులతో కనెక్ట్ అవ్వడానికి, అత్యాధునిక పరిశోధనలను యాక్సెస్ చేయడానికి, వివిధ అంతర్జాతీయ పరిశోధనలలో పాల్గొనడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. సాంకేతిక సంఘటనలు. ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఇంజినీరింగ్, టెక్నాలజీ, కంప్యూటింగ్ రంగాలలో సభ్యత్వం ఆవిష్కరణ, వృత్తిపరమైన అభివృద్ధి, నాయకత్వ నైపుణ్యాలను ఎలా పెంపొందిస్తుందో వివరించారు. ఈ సభ్యత్వం ద్వారా, విద్యార్థులు స్కాలర్ షిప్‌లు, మెంటర్‌షిప్ అవకాశాలు మరియు పరిశోధన, పాజెక్ట్ అభివృద్ధి కోసం ఐఇఇఇ ఎక్స్‌ప్లోర్ వంటి వనరులను పొందవచ్చని పేర్కొన్నారు. మరోవైపు, ఫ్యాకల్టీ సభ్యులు విలువైన వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాలు, సమావేశాలు, ప్రపంచ ప్రఖ్యాత ఐఇఇఇ జర్నల్స్‌లో ప్రచురించగల సామర్థ్యాన్ని పొందుతారని పేర్కొన్నారు. ఈ కళాశాలకు 2015 నుంచి ఐఇఇఇ స్టూడెంట్ చాప్టర్‌ను పొందిఉన్నదని, ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యాన్ని అభినందిచారు. ఈ ఐదు రోజుల పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 11 మంది అత్యుతమ పరిశోధకులచే నానోటెక్నాలజీ ఫర్ ఇంటిగ్రేటెడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్, హెల్త్‌కేర్, ఎన్విరాన్‌మెంటల్ సస్టైనబిలిటీపై శిక్షణను అందజేస్తారని అధ్యాపకులు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హైదరాబాద్ ఐఇఇఇ ఎన్‌టిసి డాక్టర్ సంతోష్ ఎస్.చైర్, ఐఇఇఇ హైదరాబాద్ విభాగం కార్యదర్శి డాక్టర్ ఎం.ఎ.జబ్బార్, కోశాధికారి డాక్టర్ వి.జయప్రకాసన్, ఐఇఇఇ ఎన్‌టిసి ప్రెసిడెంట్ ప్రొఫెసర్ జేమ్స్ మోరిస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్.తులసీరామ్ నాయుడు, సలహాదారు ఆర్‌డి, విభాగాధిపతి డాక్టర్ ఎస్.రాజశేఖరన్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, డాక్టర్ కల్పన, ఐఇఇఇ కో-ఆర్డినేటర్ డాక్టర్ సి.కుమార్ పాల్గొన్నారు.

# దోబీఘాట్‌కు ఎకరా స్థలం కేటాయించండి : ఎమ్మెల్యే



దోబీఘాట్‌ను సందర్శిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ :** దోబీఘాట్ నిర్వహణకు ఎకరా స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాష రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మదనపల్లి మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు జగన్ కాలనీ సమీపంలో ఉన్న దోబీఘాట్‌ను రజక సంఘం నాయకులు ముసలికుంట నాగయ్య, కృష్ణమూర్తి, ముద్దిమడుగు రామ్మూర్తిల ఆహ్వానం మేరకు మంగళవారం ఎమ్మెల్యే సందర్శించారు. సుధీర్ఘ కాలంగా నెలకొన్న సమస్యను పరిష్కరిస్తూ వెంటనే దోబీఘాట్ నిర్మాణం కోసం ఎకరా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాల్సిందిగా రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రజకుల కష్టాలను పట్టించుకున్న నాయకులు లేరని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో బిసిలకు సముచిత స్థానం కల్పించడం జరుగుతోందన్నారు. ఇక్కడ దోబీఘాట్ కోసం ఎకరా స్థలాన్ని కేటాయించడమే అందుకు నిదర్శనమన్నారు. ఈ మేరకు రజక సంఘం నాయకులు ముసలికుంట నాగయ్య, రామమూర్తి, కృష్ణమూర్తిలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కవిత, జాఫరున్నీషా, రెడ్డి భూ, రఘుపతి నాయుడు, ప్రభాకర్, ఒకటో వార్డు ఇంచార్జి కంచర్ల మల్లికార్జున నాయుడు, ఖాసీం, మహబాషా, రెవెన్యూ అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

## వైభవంగా సీతారాముల కల్యాణం

**ప్రజాశక్తి-వాల్మీకిపురం**

వాల్మీకిక్షేత్రంలోని శ్రీ పట్టాభి రామాలయంలో మంగళవారం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ, ఆలయంలోని మూలవర్లకు అభిషేకం, అర్చన, తోమాల సేవలతో ప్రత్యేక పూజలు జరిగాయి. భోగోత్సవ మూర్తులైన సీతారాములకు స్నపనతిరుమంజనం గావించారు. అనంతరం నూతన వధువరులైన సీతారాములను మామిడి తోరణాలు, పుష్పాలంకరణలతో సుందరంగా ముస్తాబుచేసిన ఆలయంలోని కల్యాణవేదికపై ఆశీనులు చేశారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణలు, విశేష భక్తజనం నడుమ కల్యాణోత్సవం కన్నుల పండుగగా సాగింది. చివరగా హెూమాది కార్యక్రమాలు, పూర్ణాహుతితో వేడుకలు ముగిశాయి. కల్యాణోత్సవంలో పాలొన్న భక్తులకు పట్టువస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అధికారి క్రిష్ణమూర్తి, నాగరాజ, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. **రాయచోటి :** పట్టణంలోని రెడ్డీస్ కాలనీలో వెలసిన శ్రీరామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామచంద్రస్వామి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు కావలి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. కల్యాణ దాతలు నాగిరెడ్డిగారి రెడ్డమ్మ, నాగిరెడ్డి ఆదినారాయణరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.

## విజ్ఞాన మేళాను సద్వినియోగం చేసుకోండి

**ప్రజాశక్తి-రాయచోటి**

విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాల విజ్ఞానాన్ని వెలికితీసి ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న కలామ్స్ విజన్-2024 సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని జిల్లాలోని హైస్కూల్ విద్యార్థులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో కలామ్స్ విజన్ సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్ పో ప్రాజెక్టు పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రయివేటు హైస్కూల్ విద్యార్థులు విజ్ఞాన మేళలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పిల్లలలోని సృజనాత్మకతను వెలికి తీసి వారి యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించేటట్లు ఈ కలామ్స్ విజన్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 27, 28వ తేదీలలో రెండు రోజులు పట్టణంలోని సందీప్ హైస్కూల్‌లో నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రతిభ కళాశాల చైర్మన్ శివ గంగిరెడ్డి, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.



పశువులకు నట్టల నివారణ మందులు వేస్తున్న పశు వైద్యులు

## ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

**ప్రజాశక్తి-రైల్వేకోడూరు**

రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య, గర్భకోశ వ్యాధుల చికిత్స మెగా పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఇఒ డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. మండలంలోని చియ్యవరం, కమ్మపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. దాదాపు 28 పశువులకు గర్భకోశ పరీక్షలు చేసి అవసరమైన పశువులకు మందులు అందజేశారు. 62 దూడలకు నట్టల నివారణ మందులు, 65 పశువులకు ఖనిజ లవణ మిశ్రమాన్ని, వివిధ రకాల మందులు ఇష్టూ పిడుదుల నివారణ మందు పిచికారి చేశారు. 32 పశువులకు చూలు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రాజంపేట పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ విజయభాస్కర్ రావు, రైల్వే కోడూరు సహాయ సంచాలకులు డాక్టర్ సురేష్‌రాజు, విపిఆర్ కంద్రిగ పశువైద్యాధికారి డాక్టర్ నాగశిరీష, శెట్టిగుంట పశువైద్యాధికారి డాక్టర్ ప్రతాప్ పశుసంవర్ధక సహాయకులు, గోపాలమిత్రలు, పాడి రైతులు పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**ప్రజాశక్తి-పుల్లంపేట**

మండల పరిధిలోని ఉడుమువారిపల్లి, దొండ్ల పల్లి తదితర గ్రామాలలో మంగళవారం రైతు సేవా కేంద్రం లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీహరి మాట్లాడుతూ ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలని పేర్కొన్నారు. రబీ సీజన్‌లో పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇ-పంట నమోద రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా చేయించుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ ఇన్‌ఛార్జి పి.మస్తాన్ మాట్లాడుతూ సంఘంలోని ప్రతి మహిళా కూడా ఇంటికి సరిపడ కూరగాయలను వారి పెరటి తోటలోనే పెంచుకొని ఆ కూరగాయల తినడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. డ్వాక్రా సంఘంలోని మహిళలు తమ ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్ వేసుకుంటామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో ఘన జీవామృతం, ద్రవ జీవామృతం , నీమాస్త్రం పొలాల్లో వాడడం వలన అధిక దిగుబడి వస్తుందని అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో జీవామృతం ఎలా చేసుకోవాలో డెమో చేసి రైతులకు, మహిళలందరికీ చేసి చూపించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎస్.పి. మస్తా, ఎ.లోకేశ్వర్ రెడ్డి, కార్యక్రమంలో ఉడుమువారిపల్లి విఎ చంద్రకళ, దొండ్లోపల్లి విఎ ఎ.జి.మణెమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్.షర్మిల జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-పీలేరు**


పిసిసి అధ్యక్షులు షర్మిల జన్మదిన వేడుకలను పీలేరులో ఘనంగా నిర్వహించారు. పీలేరు, కలికిరి మండలాల్లోని వృద్ధాశ్రమాల్లో కాంగ్రెస్ పార్టీ పీలేరు ఇన్‌ఛార్జ్ బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కోసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029లో షర్మిల ముఖ్యమంత్రి కావడం ఖాయమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు దువ్వా శ్రీకాంత్, గణేష్, సందీప్, గోవర్ధన్ పాల్గొన్నారు.

## విద్యా సామగ్రి వితరణ

**ప్రజాశక్తి-చిన్నమండెం**

మండల పరిధిలోని చిన్నర్సుపల్లె ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దూబ్బావారిపల్లికి చెందిన ఆర్మీ సైనికుడు పేయల నరసింహులు తన కుమారుడు ధీరజ్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని విద్యా సామగ్రి పంపిణీ చేశారు. నోటు పుస్తకాలు, కాపీ రైటింగ్ బుక్కులు,పెన్సిళ్లు, పెన్నులు ఉచితంగా అందించారు. నరసింహులును పాఠశాల విద్యా కమిటీ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రిపబ్లిక్‌డే వేడుకలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక



పవన్

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ :** ఢిల్లీలో జరగనున్న రిపబ్లిక్ డే వేడుకలకు రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.కామ్. (జనరల్) చివరి సంవత్సరం చదువుతున్న గద్దల పవన్ ఎంపికయ్యారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సికింద్రాబాద్ లోని ఎన్‌సిసి ట్రైనింగ్ క్యాంప్‌లో ఈ విద్యార్థి శిక్షణలో ఉన్నాడని, డిసెంబరు 20న ఢిల్లీ వెళ్ళనున్నట్లు తెలిపారు. అనంతరం జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొంటాడని చెప్పారు. తమ కళాశాల విద్యార్థి ఆర్‌డిసికి ఎంపికకావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలలో స్థానం పొందడం కోసం ఎంతో మంది విద్యార్థులు ప్రయత్నం చేస్తూ ఉంటారని, ఆర్‌డిసి. క్యాంప్ లో పాల్గొనడం వలన విద్యార్థులు క్రమ శిక్షణ కలిగి ఉంటారన్నారు. కడప ఎన్‌సిసి 30 వ పరిధిలో రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణమని సిటీఒ నరేష్ బెహరా పేర్కొన్నారు. పవన్ ఆర్‌డిసికి ఎంపిక కావడానికి కళాశాల పీడీ, మాజీ ఎన్‌సిసి అధికారి మేజర్ సి.విజయ భాస్కర్ కృషి అభినందనీయమన్నారు.

## 'గ్రా' పీలేరు చైర్మన్‌గా మహబూబ్‌బాషా

**ప్రజాశక్తి-పీలేరు :** ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం (గ్రా) పీలేరు నియోజకవర్గం అధ్యక్షులుగా పీలేరుకు చెందిన ఎస్.మహబూబ్‌బాషా నియమితులయ్యారు. గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ జాతీయ చైర్మన్ కాసల కోసయ్య ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి పత్తిపాటి సురేష్ కుమార్, రాష్ట్ర చైర్మన్ భవనగిరి వెంకట గణేష్‌లు తిరుపతి జిల్లా చైర్మన్ జూపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో తిరుపతిలో ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం(గ్రా) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీలేరు కు చెందిన ఎస్.మహబూబ్‌బాషాను అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజ కవర్గ చైర్మన్‌గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామక వివరాలను తెలిపారు. జూపల్లి రవికు మార్ మాట్లాడుతూ ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం (గ్రా) పీలేరు నియోజకవర్గం చైర్మన్‌గా నియమితులైన మహబూబ్‌బాషాకు అభినందనలు తెలిపారు.



నియామక పత్రాన్ని అందుకుంటున్న మహబూబ్‌బాషా

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు : ఎంపిడిఒ



గాలివీడు : స్థానికీకరణపై మాట్లాడుతున్న ఎంపిడిఒ జవహర్ బాబు

**ప్రజాశక్తి-నిమ్మనపల్లి**

మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను కలసి రూపొందిద్దామని ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచా యతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్, 2024-25 కార్యాచరణ ప్రణాళిక-స్థానికీకరణ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పై రెండు రోజులు శిక్షణా, గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలను స్థానికంగా అభివృద్ధి చేయటానికి అవసరమైన పనులను గుర్తించి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. స్థానిక సర్పంచ్‌లు గ్రామాలలో ప్రాధాన్యత కలిగిన పనులను గుర్తించాలని, గ్రామాల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని అన్నారు. పరిస రాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, ఆరోగ్యంగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రజలకు శుద్ధమైన తాగునీరును అందించాలని సూచించారు. గ్రామస్థాయిలోనే యువతకు అవసరమైన అన్ని వనరులను సమకూర్చే దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రజలకు సామాజిక భద్రతను కల్పించాలన్నారు. ఈ అవకాశాన్ని పూర్తిగా సద్విని యోగం చేసుకొని గ్రామా లను అభివృద్ధి బాట పట్టించటానికి సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు కలిసికట్టుగా కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలు, సచివాల య ఉద్యోగులు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** గ్రామ పంచాయతీల సమగ్రాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎంపిడిఒ నాగార్జునరావు అన్నారు. మండల సభా భవనంలో పంచాయతీ సర్పంచ్‌లకు పంచాయ తీలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా వివరించారు. గ్రామపంచాయతీలో నీటి సమృద్ధి గల గ్రామాలుగా, పరిశుభ్రమైన పచ్చనైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. స్వయం సమృద్ధి తో మౌలిక సదుపాయాలు గల గ్రామంగా, సామాజిక న్యాయం సామాజిక భద్రత కలిగిన గ్రామంగా తదితర అంశాలపై సర్పంచ్‌లకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. **వీరబల్లి :** సుస్థిరాభివృద్ధి సాధనకు అందరూ కృషి చేయాలని ఎంపిడిఒ నూర్జహాన్ కోరారు. మండల పరిషత్ సభాభవనంలో మండల, గ్రామ స్థాయి అధికా రులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ మండలంలోని అన్నిశాఖల సమన్వ యంతో గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ, ప్రజల అవసరాలను గుర్తించి జిపిడిపిలో పొందుపరుస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు పర్యావేక్షణ అధికారి అష్రఫ్, ఇఒపిఆర్‌డి రామచంద్ర రెడ్డి, ఎపియం ఖాదర్‌వలి, సిహెచ్‌ఒ సుధాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ ఇర్ఫాన్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సరస్వతమ్మ, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **కలికిరి:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన స్థానికీకరణ సుస్థిర అభివృద్ధి లక్షాల పై మండలం నందలి సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. సామజిక న్యాయం, సానజిక భద్రత గురించి శిక్షణ పొందిన మండల స్థాయి అధికారులతో శిక్షణ అందించినట్లు ఎంపిడిఒ తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. **గాలివీడు:** స్థానికీకరణ-సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు అంశంపై స్థానిక ఎంపిడిఒ సభా భవనంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు మంగళవారం ఎఇఒ-1 పిల్లి. నాగరాజు మాట్లాడుతూ గ్రామస్థాయిలో అభివృద్ధిపై దృష్టి పెట్టి పరిసరాల పరిశుభ్రత, పర్యావరణం, స్వచ్ఛ జలం వంటి పది అంశాల పైన వివరంగా వివరించారు. ఎంపిడిఒ సిఎ.జవహర్ బాబు మాట్లాడుతూ శిక్షణ పొందిన మీరు గ్రామాల్లో పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత, మొక్కల సస్యరక్షణ, సమగ్ర ప్రణాళిక రూపంగా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాసులు ఆర్‌డబ్ల్యూజెఇ, కృష్ణ సచివాలయ సెక్రటరీలు, పంచాయతీ కార్యదర్శి, విఆర్‌ఒలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.




నిమ్మనపల్లి: మాట్లాడుతున్న ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి

# హార్సిలీహిల్స్‌లో పటిష్ట పోలీసు బందోబస్తు : సిఐ




వాహనాలను తనిఖీ చేస్తున్న సిఐ జీవన్ గంగానాథ్‌బాబు

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

నూతన సంవత్సరం పురస్కరించుకొని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ వద్ద పటిష్ట భద్రతను ఏర్పాటు చేసినట్లు సిఐ జి.జీవన్‌గంగానాథ్‌బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలకు హార్సిలీహిల్స్‌కు పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు సిబ్బందితో గస్తీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొండపైకి వెళ్లే ప్రతి ఒక్క వాహనాన్ని కొండ కింద ప్రాంతంలో టోల్ గేట్ వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేసి పైకి అనుమతిస్తున్నామని తెలిపారు. కొండపైకి వెళ్లే పర్యాటకులు మందు, గుట్కా లాంటి నిషేధిత వస్తువులను తరలిస్తే ఎటువంటి పరిస్థితుల్లో కూడా అనుమతించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక ప్రజలు ప్రశాంత వాతావరణంలో కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని, ద్విచక్ర వాహనాల్లో మైనర్‌లకు ప్రవేశం లేదని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నాగరాజు గౌడ్, హోంగార్డు అంబరీష్ పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్**

రెవెన్యూ సదస్సులతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ గ్రామ సదస్సులలో భాగంగా మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అవలంబించిన విధానాలతో భూసమస్యలు అధికమయ్యాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కబ్జాలను వెలికి తీసేందుకు టిడిపి చేపట్టిన రెవెన్యూ సదస్సులను ప్రజలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. భూసమస్యల సత్వర పరిష్కా రానికి రెవెన్యూ అధికారులు, సిబ్బంది చొరవ చూపాలన్నారు. రెవెన్యూ సదస్సులలో అర్హులైనవారు సామాజిక పింఛన్లు, హౌసింగ్, రేషన్ కార్డు వంటి సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఒకటవ వార్డు ఇన్‌ఛార్జి కంచర్ల మల్లికార్జున నాయుడు, జాఫరున్నీషా, రెడ్డిబూ, వేమయ్య, ఖాసీం, రాజ్ కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రామాపురం :** భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశమని తహశీల్దార్ రామాంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని సరస్వతిపల్లి, గువ్వల చెరువు సచివాలయంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. భూ సమస్యలు ఉన్నవారు ఫిర్యాదు చేస్తే వెంటనే వాటని పరిష్కరిస్తామని అన్నారు. గ్రామాల్లోని భూ సమస్యలను పరిష్కా రానికి చొరవ తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మనీ, ఆర్‌ఐ సమ్మత్‌ఖాన్‌రెడ్డి, సర్పంచ్ మున్నీర్‌బాషా, విఆర్‌ఒ సుబ్బారెడ్డి, గడికోట భాస్కర్‌రెడ్డి, గడికోట అనంత పద్మనాభరెడ్డి, రైతులు పాల్గొన్నారు. **గాలివీడు :** గాలివీడు-3 సచి వాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సుకు 28 దరఖా స్తుల అందినట్లు తహశీల్దార్ జె.భాగ్యలత పేర్కొన్నారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ రఘురాం, విఆర్‌ఒ అల్లాబకాష్, సర్వేయర్లు, రైతులు, ప్రజలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మండలంలోని బాల్‌రెడ్డి గారి పల్లెలో మంగళవారం రెవెన్యూ సదస్సు జరిగింది. తహశీల్దార్ హరి కుమార్, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో ప్రజలు, రైతుల నుంచి రెవెన్యూ, ఇతర సమస్యల పై వినతి పత్రాలు స్వీకరించారు. పిజిఆర్ఎస్ వెబ్సైట్లో నమోదు చేసి అర్జీదా రులకు రశీదులు అందించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తహశీల్దార్ తెలిపారు. కార్యక్ర మంలో కూటమి నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. **టి.సుండుపల్లి :** మండలం రాయవరం గ్రామ ంలో రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ దైవధీనం, మండల సర్వేర్ వెంకట సుబ్బయ్య, రెవెన్యూ శాఖ అధికారులు ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరిం చారు. ప్రజల నుంచి అర్జీలను పరిశీలించి 45 రోజుల్లో పరిష్కారం చూపుతామని అన్నారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జనసేన నాయకులు రామ శ్రీనివాస్,మచ్చ లక్ష్మీ నారాయణ, షేక్ సలీమ్, శ్రీనివాస రాజు, మదన్‌కుమార్, సుధీర్ నాయుడు, మధు, బాలయ్య పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులో అర్జీలు తీసుకుంటున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

## విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ :** విద్యుత్‌ను పొదుపుగా వినియోగించి పర్యావరణ పరిరక్షణకు పాల్పడాలని విద్యుత్ శాఖ ఇఇ ఎన్.రాజశేఖర్రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రాజంపేట డివిజన్ విద్యుత్ శాఖ ఇఇ ఎన్. రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఇంధనం పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ డివిజన్ కార్యాలయం నుంచి పాత బస్టాండు, మార్కెట్, మెయిన్ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు సిబ్బందితో కలిసి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఇ మాట్లాడుతూ విద్యుత్ వాడకంలో పొదుపు చాలా అవస రమని, విద్యుత్ పొదుపు చేయడం వలన మన పర్యావరణాన్ని ఎంతగానో కాపాడ వచ్చునని అన్నారు. వినియోగం లేని చోట ఫ్యాన్, ఎసిలుగాని, లైట్లు గాని స్విచ్ ఆఫ్ చేసి తగు జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పొదుపు వారోత్సవాల్లో రాజంపేట డిఇఇ ఎం.సురేంద్రనాథ్, ఎఇలు చంద్రశేఖర్, ఈశ్వర్ రాజు, జెఇలు దస్తగిరి, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి : ఎంఇఒ

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్**

విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని రాజంపేట మండల విద్యాశాఖ అధికారి సుబ్బరాయుడు సూచించారు. మంగళవారం మన్నూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల ఆధ్వర్యంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఇఒ సుబ్బరాయుడు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ వారిని మనం ప్రత్యేకంగా చూసుకోవాలని, వైకల్యం ఉన్నట్లు ఎప్పుడూ మనము ఆ లోపాన్ని గుర్తు చేయకూడదన్నారు. వారిలో ఉన్న నైపుణ్యాన్ని బయటకు తీయాల్సిన బాధ్యత తల్లితండ్రులదే నని అన్నా రు. దివ్యాంగుల పోషణలో భవిత పాఠశాల ఉపాధ్యాయునీలు మాధవి, నాగమణి ప్రముఖ పాత్ర ఉందన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను పాఠశాలకు పంపడం వలన వారిలో మానసిక ధైర్యం, ఉల్లాసం వృద్ధి చెందుతుందని అన్నారు. రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు క్రీడా పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఎంఇఒ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో భవిత పాఠశాల ఉపాధ్యాయులు, ఫిజియోథెరపీలు, రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సం ఘం కార్యదర్శి వెంకటప్రసాద్, కెసిటి ట్రస్ట్ చైర్మన్ కల్పన పాల్గొని విద్యార్థులకు కేక్, అల్పాహారాన్ని అందించారు.

## 'అద్దేపల్లి'కి మైనార్టీల సత్కారం

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్**

రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్‌రాజును మంగళవారం రాజంపేట ముస్లిం మైనారిటీ నాయకులు వారి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అద్దేపల్లి ప్రతాప్‌రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలకు ఎలాంటి అవసరం వచ్చినా తనకు తెలియజేస్తే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. తన వంతు సహాయ సహకారాలు ముస్లిం మైనారి టీలకు ఎల్లవేళలా ఉంటాయని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, ప్రధాన కార్యదర్శి అబూబకర్, మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు జిలాని, రాష్ట్ర బిసి కార్యదర్శి ఇడిమడకల కుమార్, మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె కరీం, ఖాదర్ భాషా, తుపాకులబాషా, తుపాకుల రసూల్, ముబారక్ పాల్గొన్నారు.



అద్దేపల్లిని సత్కరిస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు




వలిసాబ్ మిద్దెపైన చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు

## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

**ప్రజాశక్తి-గాలివేడు**

స్థానిక పట్టణంలోని పావని సర్కిల్ వద్ద నివాసమున్న పాలగిరి వలి సాబ్ పైన మిద్దె పైన చేయి పెట్టి నిలబడితే చేతికి అందే ఎత్తులో 11కెవి విద్యుత్ తీగలు ఉండటంతో చుట్టూ ప్రక్కల నివాసముండే ప్రజలు భయాందోలన చెందుతున్నారు. గతంలో రోడ్డు వెడల్పు చేసే క్రమంలో టాన్స్‌కో అధికారులు విద్యుత్ లైన్ మార్చకపోవడంతో విద్యుత్ తీగలు కిందికి వచ్చాయని అంటున్నారు. ట్రాన్స్‌కో అధికారులకు ఆరు నెలల నుంచి వినతి పత్రం సమర్పిస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వర్షం వస్తే సందర్భంలో విద్యుత్ తీగల రాపిడి వల్ల నిప్పులు పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రధాన రహదారిపైనే విద్యుత్ తీగల కింద ఎత్తులో వేలాడు న్నాయని, ఇక గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించు కోవ చ్చని అన్నారు. ఇప్ప టికైనా ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## పేదల కోసమే ఉచిత వైద్య శిబిరం

**ప్రజాశక్తి-రామాపురం**

మారుమూల గ్రామాల ప్రజలుఉచిత వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని మండల టిడిపి నాయకుడు గాలివీడు సురేం ద్రనా థ్‌రెడ్డి పేర్కొన్నారు. చిట్లూరు గ్రామం కస్పాలో గల శివాలయంలో మంగళ వారం తిరుపతి చెందిన రమాదేవి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సహ కారంతో పేద ప్రజల కోసం చేపట్టిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారం భించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కువగా కిడ్నీ, కీళ్ల నొప్పుల సమస్య లతో బాధపడు తున్న వారి సంఖ్య అధికంగా ఉన్నారని అలాంటి వారి ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. మండల ప్రజలే కాకుండా వీరవల్లి, లక్కిరెడ్డిపల్లి చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 200 మంది వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో చెన్న కృష్ణారెడ్డి, దేవదర్శన్ రెడ్డి, రామ కృష్ణ గౌడ్, సహదేవరెడ్డి, ఎస్‌టిఎస్‌సిఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ, చిన్నప్ప, లక్ష్మయ్య రమేష్, రమాదేవి ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాజమ్మకు పింఛను మంజూరు చేస్తాం : ఎఒ

**ప్రజాశక్తి వార్తకు స్పందన**

**ప్రజాశక్తి-పుల్లంపేట**

మండల పరిధిలోని దేవసముద్రం వడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎరికల రాజమ్మకు వితంతు పింఛన్ మంజూరు చేస్తామని ఎఒ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం '18 నెలలుగా పింఛన్ కోసం నిరీక్షణ' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన రాజమ్మ నివాసానికి వెళ్లి తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 నెలలుగా రాజమ్మకు పింఛన్ అందకపోవడం అన్నది వాస్తవమేనని తెలిపారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరూ వేలిముద్ర వేయాలన్న నిబంధన ఉండటం వలన రాజమ్మకు పింఛన్ మంజూరు కాలేదని వివరించారు. రేషన్ కార్డులో ఉన్న తన కుమారుడు బతుకు దేరువు కోసం కువైట్ వెళ్లడం వలన రేషన్ కార్డులో ఫింగర్ వేయలేక పోవడం వలన పింఛన్ మంజూరు కావడానికి ఇబ్బంది ఏర్పడిందని అన్నారు. ప్రస్తుతం పింఛన్ కు సంబంధించిన వెబ్ సైట్ పనిచేయడం లేదని, వెబ్ సైట్ అందుబాటులోకి రాగానే ఆమెకు పింఛన్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**ప్రజాశక్తి-పుల్లంపేట**

మండల పరిధిలోని టి.కమ్మపల్లి జడ్‌పి హైస్కూల్‌లో సోమవారం మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల కమిటీ చైర్మన్ పి. నాగేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతో రోజుకో మెనూతో విద్యార్థులకు మంచి భోజనాన్ని అందిస్తోందని అన్నారు. విద్యార్థులు కడుపునిండా తినేలా వండాలని ఆయన వంట నిర్వా హకురాలుని సూచించారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురా వాలని పేర్కొన్నారు. రాబోవు 10వ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.సబిత, పాఠశాల ఉపాధ్యాయులు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, రమణయ్య, ఆసిఫ్‌బాషా పాల్గొన్నారు.

# క్రైం కార్నర్

## కారు బీభత్సం : తప్పిన ప్రమాదం

**- ముగ్గురికి గాయాలు**

**ప్రజాశక్తి - రాయచోటి టౌన్**

పట్టణంలోని బంగ్లా సర్కిల్ వద్ద కారు బీభత్సం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..మంగళవారం తెల్లవారు జామున పట్టణానికి చెందిన షేక్ నవాజ్ బాషా, మొగల్ తబ్రేజ్, సయ్యద్ జాకీర్‌తో మరో యువకుడు మద్య మత్తులో కారు నడుపుతూ స్థానిక బంగ్లా సర్కిల్ రోడ్డులో పక్కనే ఉన్న టిఫిన్ బండ్లపై దూసుకెళ్లిందన్నారు. ఈ ప్రమాదంలో రెండు టిఫిన్ బండ్లతో పాటు కారు నుజునుజ్జు అయిందని అన్నారు. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులకు గాయాలైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించినట్లు తెలిపారు. గాయపడిన యు వకులను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. మద్యం మత్తులో ఈ ప్రమాదం జరగడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు పోలీసులు తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

**ప్రజాశక్తి- బి.కొత్తకోట**

మండలంలోని గుమ్మసముద్రం పంచాయతీ, గుడ్లవారిపల్లికి చెందిన విజయనిర్మల(34) మంగళవారం అనుమానాస్పద మృతి చెందింది. విజయనిర్మల సోదరుడు హరీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బి.కొత్తకోట సిఐ జీవన్ గంగానాథ్‌బాబు తెలిపారు. ఈ సం దర్భంగా సిఐ మాట్లాడుతూ విజయనిర్మల మృతికి కారణాలు తెలియాల్సి ఉం దని, ఆమె సోదరుడు ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా నమోదు చేసినట్లు తెలిపారు. మృతికి గల కారణాలను విచారణలో వెల్లడిస్తామని తెలిపారు.

## గాయపడిన యువకుడు..

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్**

ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మంగళ వారం మృతి చెందాడు. మదనపల్లె తాలూకా సిఐ కళా వెంకటరమణ కథనం మేరకు.. మదనపల్లె మండలం, కొత్తవారిపల్లి పంచాయితీ, కాశీరావుపేట సమీపంలోని కంకర ఫ్యాక్టరీ వద్ద సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహనంలో వెళ్తున్న మదనపల్లెకు చెందిన ప్రవీణ్ కుమార్(20)ను కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడిని స్థానికులు 108లో మదనపల్లె లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగళూరుకు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సిఐ తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కోడిపందెం రాయుళ్లు అరెస్టు

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్**

కోడిపందెం ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు మదనపల్లె టూటౌన్ సిఐ రామచంద్ర తెలిపారు. పట్టణంలోని వీవర్స్ కాలనీ వద్ద పెద్ద ఎత్తున కోడి పందెం ఆడుతున్నట్లు సమాచారం అందిందన్నారు. డిఎస్‌పి కొండయ్య నాయుడు ఆదేశాల మేరకు ఎస్‌ఐ రహీం వెంటనే సిబ్బందితో వెళ్లి కోడి పందెం స్థావరంపై దాడులు నిర్వహించినట్లు చెప్పారు. ఈ దాడుల్లో కోడి పందెం ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద మూడు పందెం కోళ్లు, రూ. 7,82లు నగదును సీజ్ చేసి కేసు నమోదుచేసి, అరెస్టు చేసినట్లు తెలిపారు.